కాలం విలువ తెలుసుకో.. విజయం దిశగా సాగిపో..!

కాలం చాలా విలువైనది.. ఒక్క నిమిషం కూడా వెనక్కు తిరిగిరాదు.. నిన్నో.. మొన్నో 2024లో అడుగుపెట్టినట్టుంది.. అప్పుడే 365 రోజులు అయిపోయాయి.. రోజులు క్షణాల్లా గడచిపోయాయి. 2025లో అడుగుపెట్టేశాం.. ఈ ఏడాది ఏం సాధించామంటే.. చాలామందికి ఒక క్వశ్చన్ మార్క్.. ఏదో అలా గడిపేస్తారు.. 2025 మాత్రం అలా కాకూడదు.. మనకంటూ ఒక లక్ష్యం ఉండాలి.. పట్టుదలగా సాధించాలనే తపన ఉండాలి.. అందుకు ఏం చేయాలంటే.. 2+0+2+5 ఫార్ములా వాడాల్సిందే.. విజయం సాధించాల్సిందే.. మన జీవితం మన చేతుల్లోనే ఉంది.. ఒక్కసారి రెడీ వన్ టూ త్రీ అంటూ విజయం దిశగా పరుగెత్తి చూడు.. అపజయం తలవాల్చుతుంది.. ఈ సక్సెస్ ఫార్ములా విజయం వాకిట నిలబెడుతుంది.. హ్యాపీ న్యూ ఇయర్...



2 — ఉదయం.. సమయం..

విజయం సాధించిన ఎవరి జీవితాన్ని తరచి చూసినా అందులో ఉషోదయానిది, సమయపాలనది తొలి వరుస.. నేడు యువత పద్ధతి మారింది.. సమయపాలన అనేది లేకుండా పోయింది.. రాత్రంతా మేల్కొని ఉండడం.. బయట తిరగడమో, లేదా సెల్‌తోనే కాలక్షేపం చేయడం.. ఎప్పుడో తెల్లవారుజామున పడుకోవడం.. ఆలస్యంగా లేవడం ఇదీ దినచర్య.. ఉషోదయం చూసే యువతను వేళ్ల మీద లెక్కించవచ్చు. ఈ ఏడాదైనా అది మారుద్దాం.. ఉషోదయాన్నే లేద్దాం.. వాకింగో, వ్యాయామమో చేద్దాం.. ఇక ఎవరికైనా విలువైనది టైమ్. సమయపాలన కూడా విజయానికి బాట వేస్తుందని నిరూపిద్దాం!

0 — హీరో కాదు.. 'జీరో'

యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారిపోతున్నారు.. ఈజీ మనీ కోసం ఎగబడుతున్నారు.. గంజాయి.. మందు.. పేకాట.. డ్రగ్స్‌కు బానిసలవుతున్న వారి సంఖ్య పెరుగుతోంది.. మరోవైపు ఈజీ మనీ కోసం పక్కదారి పడుతున్నారు.. గంజాయి రవాణా.. మద్యం అమ్మకాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు అలవాటుపడుతున్నారు.. జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారు.. నేరాల చిట్టా తిరగేస్తే యువత పాత్ర స్పష్టమవుతోంది. డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు విద్యార్థులూ చిక్కుతున్నారు. ఈ దారిలో ప్రయాణిస్తే హీరోలు అవ్వరు. వీటికి దూరంగా 'జీరో'గా ఉంటేనే బెటర్..!

2 — లక్ష్యం.. సరి'కొత్తగా..'

ప్రతి ఒక్కరికీ ఒక లక్ష్యం ఉండాలి.. సాధించాలనే తపన.. కొత్త ఏడాది చాలామంది ఏవో లక్ష్యాలు పెట్టుకుంటారు. కానీ వాటిని సాధించాలంటే పట్టుదల ఉండాలి.. క్రమబద్ధమైన ప్రణాళిక ఉండాలి. లక్ష్యం కోసం కష్టపడాలి. విజయాన్ని సాధించడమే కాదు, సాధించే క్రమంలో సాగే ప్రయాణాన్ని ప్రేమించాలి. అప్పుడు గురి కుదురుతుంది. లక్ష్యం మీ వశం అవుతుంది. ఈ జనరేషన్‌తో పరుగుపెట్టాలి. అంటే కొత్తగా ఆలోచించాలి. అప్‌డేట్ కావాలి. విద్యార్థులైనా, యువత అయినా, ఉద్యోగులైనా, వ్యాపారులైనా ఏ రంగంలో ఉన్నా కొత్త సమాచారంపై అవగాహన ఉండాలి. టెక్నాలజీపై పట్టు సాధించాలి..!

5 — సక్సెస్‌కు ఐదు మెట్లు..

విజయానికి ఈ ఐదూ పాటించాల్సిందే..

- శ్రమయేవ జయతే అన్నారు.. ఎవరు కష్టపడతారో వారిదే విజయం..
- చెప్పడం కన్నా వినడానికి, తెలుసుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పుస్తకాలు చదవాలి. లోకం పోకడ, ప్రాపంచిక విషయాలపై జిజ్ఞాస ఉండాలి.
- నాయకత్వ లక్షణాలు ఉంటేనే సరైన విజయం సిద్ధిస్తుంది. బృందంతో కలిసి పనిచేయడంలో చురుకైన పాత్ర ముఖ్యం.
- ఆనందంగా గడిపే సమయం ఉంచుకోవాలి. ఒత్తిడిని అధిగమించాలి. కొత్త ప్రాంతాలను సందర్శిస్తే అదే 'రీచార్జ్'
- బంధాలను నిలుపుకోవడం నిరంతరం సాగాలి. కళాత్మకంగా జీవితాన్ని నిర్మించాలి.



సుఖసంతోషాలు వెల్లివిరియాలి

మరో నవవసంతంలోకి అడుగుపెడుతున్న శుభవేళ జిల్లా ప్రజలందరి జీవితాల్లో ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియాలి. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు. జిల్లా ప్రజలంతా ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో కాకినాడ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచేందుకు తమ తోడ్పాటును అందించాలి.

- షాన్‌మోహన్, జిల్లా కలెక్టర్



కొత్తగా.. 2025 పయనిద్దాం!

మేలుకో యువత.. మీదే భవిత

- కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2025లో అడుగేద్దాం..
- పట్టుదల, ఉక్కుసంకల్పంతో అనుకున్నది సాధిద్దాం
- అత్యున్నత శిఖరాలకు ఎదిగేలా సంకల్పం చెబుదాం

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

జీవితం... మన చేతుల్లోనే.. చేతల్లోనే ఉంది.. ఆకాశమంత ఎత్తుకు ఎదగాలన్నా.. అధఃపాతాళానికి పడిపోవాలన్నా అంతా మన చేతుల్లోనే ఉంటుంది. నలుగురు మెచ్చేలా విజయం సాధించి అందరికీ స్ఫూర్తిగా నిలబడేలా అవకాశం అందరికీ వస్తుంది.. కానీ నిలబెట్టుకునేది కొందరే.. తల్లిదండ్రుల మాట వింటూ గురువుల అడుగు జాడల్లో నడిస్తే అనుకున్నది సాధించి ఎంతో ఎత్తుకు ఎదగడం సులువే.. కానీ వారిని ధిక్కరించి కెరీర్‌ను టేకిట్ ఈజీగా తీసుకుని చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని పాడు చేసుకుంటున్న వారెందరో ఉన్నారు. కొంగొత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వేళ.. ప్రతి ఒక్కరూ ఓ ఛాంపియన్‌గా ఎదగాలనే సంకల్పంతో కదిలితే అనుకున్న రంగంలో యువత విజయం సాధించడం కష్టమేం కాదు.. దీనికి స్ఫూర్తిగా నిలుస్తున్న వారెందరో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచే నిరూపిస్తున్నారు. అందుకే కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో గోదావరి జిల్లావాడిగా చెబుతున్న ఓ గుకేష్‌లా యువత కెరీర్‌లో విజయతీరాల వైపు కదలాల్సిన తరుణమిదే.

కలలు కనండి.. ఆ కలలను నిజం చేసుకోండి.. అని అబ్దుల్ కలాం అన్నారు.. యువతరం కూడా కలలు కనాలి.. అది నెరవేరే వరకూ గుకేష్ లా ప్రయత్నించాలి.. 18 ఏళ్ల యువకుడు గుకేష్ అతి చిన్న వయసులో వరల్డ్ చెస్ చాంపియన్‌గా నిలిచాడు.. ఈ విజయం ఒక్కరోజుతో వచ్చింది కాదు.. ఎన్నో ఏళ్ల కల.. ఆ కలను ఇటీవల నిజం చేసుకున్నాడు.. అందరి దృష్టిని ఆకర్షించాడు..ఈ ఒక్కడే కాదు.. ఇటువంటి వారెందరో ఉన్నారు.. ఇటీవల రాజమహేంద్రవరానికి చెందిన ఇద్దరు 12, 65 ర్యాంకులు సాధించి యూపీపీఎస్సీకి ఎంపికయ్యారు.. కోనసీమకు చెందిన మరో కుర్రాడు క్రికెట్ టీంకి ఎంపికై అందరినీ ఆశ్చర్యంలో ముంచాడు.. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏమీ లేదు.. అది చెస్ అయినా యూపీపీఎస్సీ అయినా.. ఇంకెందుకు ఆలస్యం కొత్తగా పయనిద్దాం.. అనుకున్నది సాధిద్దాం!

2024 హీరోలు వీళ్లు..


గుకేష్


ఉష్ణీష్ నందన్ / ప్రగతి / పీఎస్ఎన్ రాజు

కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.. ఉక్కు సంకల్పంతో ముందుకు సాగితే జీవితంలో విజయతీరాలకు చేరుతారు. దీన్ని చేసి చూపించిన వారెందరో. 2024కు వీడ్కోలు పలుకుతూ 2025లోకి అడుగుపెడుతున్న వేళ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో యువత కొత్త ఆశలు.. ఆకాంక్షలతో ముందడుగు వేసేలా సంకల్పం చెప్పుకోవాల్సిన తరుణమిది. ఈ కొత్త ఏడాదిలో విజయం సాధించే దిశగా అడుగులు వేయాల్సిన సమయం రానే వచ్చింది. అది చదువులో అయినా.. ఉద్యోగ సాధనలో అయినా.. మీకు మీరే ఛాంపియన్‌గా ఎదగాలి. ఈ దిశగా ఈ కొత్త ఏడాది నుంచి ఆలోచనల్లో మార్పులతో ముందుకుసాగాలి. జీవితంలో విజయం సాధించడానికి వెన్నంటే మనకు తల్లిదండ్రుల రూపంలో గురువులు ఉంటారు. వీరి ప్రోత్సాహాన్ని విజయానికి మెట్టుగా వాడుకుని ముందుకు కదిలితే ప్రతి ఒక్కరు ఛాంపియన్‌గా ఎదుగుతారు. ఇందుకు ఎందరో విజేతలు జిల్లా నుంచే స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 18 ఏళ్ల 18 నెలల వయసులోనే ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా గుకేష్ నిలిచి ఔరా అనిపించారు. రాజమహేంద్రవరానికి చెందిన బోళ్ల ఉష్ణీష్ నందన్ గతంలో జరిగిన యూపీపీఎస్సీలో 71 ర్యాంక్ సాధించి శిక్షణలో ఉన్నాడు.. అయితే ఎందుకో ఆ ర్యాంకు నచ్చలేదు.. పట్టుదలతో చదివాడు.. నవంబరు 22న విడుదలైన ఫలితాల్లో 12వ ర్యాంకు సాధించాడు. బొమ్మూరుకు చెందిన ప్రగతి తొలిసారి యూపీపీఎస్సీలో 65వ ర్యాంకు సాధించి ఔరా అనిపించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జిల్లా రాజోలుకు చెందిన పెన్మత్స సత్యనారాయణరాజు క్రికెట్ టీమ్‌కి ఎంపికై చిన్ననాటి నుంచి ఉన్న తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. ఇలా ఒకరేంటి ఉమ్మడి తూర్పుగోదావరిలో 22 లక్షల మంది యువతరంలో పట్టుదల, క్రమశిక్షణతో ఛాంపియన్‌లుగా నిలుస్తున్నవారెందరో. చదువు, ఉద్యోగం ఏదైనా సరే పట్టుదల, తల్లిదండ్రుల అండదండలతో కెరీర్‌లో సక్సెస్ అయ్యే అవకాశం యువత వదులు కోకూడదు. ఈ కొత్త ఏడాదిలో మీరూ విజేతగా నిలవాలంటే ఈ నూతన సంవత్సరంలో పట్టుదల, క్రమశిక్షణ, జీవితంలో ఎదగాలనే సంకల్పంతో అడుగులు ప్రారంభించాలి. మీరేంటో నిరూపించాలి. విజయం సాధించాలి.



టాలెంట్ ఉండాలే కానీ.. అది ఏదో ఒక రూపంలో బయటపడుతూనే ఉంటుంది.. ఈ చిత్రమే చూడండి.. ఒక రావి ఆకులో అనపర్తి జీబీఆర్ కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థిని బద్రిరాజు లక్ష్మీ సుప్రజ పార్వతి ఎంత చక్కగా చెక్కిందో.. చూస్తుంటే ఆహా అనిపిస్తుంది కదూ.. - అనపర్తి

విజయాలను సొంతం చేసుకోవాలి



నూతన సంవత్సర వేడుకలను ఆనందమయంగా కుటుంబాలతో జరుపుకోవాలి. యువత వారి వారి కుటుంబాలతో సంతోషమయంగా 2025లోకి అడుగిడాలి. ఈ క్రమంలో ఎవరు కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోం. జిల్లా ప్రజలు కొత్త సంవత్సరంలో ఎన్నో విజయాలను సొంతం చేసుకోవాలి. విద్యార్థులు వారు భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలి. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

- విక్రాంత్‌పాటిల్, జిల్లా ఎస్పీ

తొలిరోజు ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 94 శాతం

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): తొలి రోజు మంగళవారం జిల్లావ్యాప్తంగా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 94 శాతం వరకు పూర్తయ్యింది. జిల్లాలో 2,73,202 మంది పింఛన్‌దారులు ఉండగా 2,56,120 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పంపిణీ సాగింది. జిల్లాలో ఉన్న గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి వితంతు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు వంటి అన్ని వర్గాల వారికి పింఛన్లు పంపిణీ చేశారు. ఎన్‌టీఆర్ పింఛన్ లబ్ధిదారులు కొత్త సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసింది. దీంతో లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు వెలిశాయి.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తక్షణమే న్యాయం జరగాలి : జిల్లా కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎస్సీ ఎస్టీ వర్గాలపై అరాచకాలు, అకృత్యాల కేసుల్లో బాధితులకు సత్వర పరిహారం, న్యాయం అందేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాలులో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ, దాడులు నిరోధ చట్టం అమలుపై ఏర్పాటైన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 53 అట్రాసిటీ కేసులు విచారణలో ఉండగా, కాకినాడ డివిజన్ పరిధిలో 26, పెద్దాపురం డివిజన్ పరిధిలో 27 ఉన్నాయన్నారు. వీటిలో కులధ్రువీకరణ పత్రం, లీగల్ ఓపీనియన్, నిందితుల అరెస్టు, కోర్టు కోరిన వివరణలు, స్టేఆర్డర్లు వంటి అంశాల్లో పెండింగ్ ఉన్న అంశాలపై పోలీస్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి కేసులన్నిటిపై జనవరి 10నాటికి విచారణ పూర్తయ్యేలా చూడాలన్నారు. నూతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ ఏర్పాటయ్యే లోపు పెండింగ్ కేసులన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, డీఆర్‌వో వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి తదితరులు పాల్గొన్నారు.

2025 Happy New year

January

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
1				1	2	3	4
2	5	6	7	8	9	10	11
3	12	13	14	15	16	17	18
4	19	20	21	22	23	24	25
5	26	27	28	29	30	31	

February

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
5							1
6	2	3	4	5	6	7	8
7	9	10	11	12	13	14	15
8	16	17	18	19	20	21	22
9	23	24	25	26	27	28	

March

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
9							1
10	2	3	4	5	6	7	8
11	9	10	11	12	13	14	15
12	16	17	18	19	20	21	22
13	23	24	25	26	27	28	29
14	30	31					

April

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
14			1	2	3	4	5
15	6	7	8	9	10	11	12
16	13	14	15	16	17	18	19
17	20	21	22	23	24	25	26
18	27	28	29	30			









May

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
18					1	2	3
19	4	5	6	7	8	9	10
20	11	12	13	14	15	16	17
21	18	19	20	21	22	23	24
22	25	26	27	28	29	30	31

June

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
23	1	2	3	4	5	6	7
24	8	9	10	11	12	13	14
25	15	16	17	18	19	20	21
26	33	23	24	25	26	27	28
27	29	30					

July

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
27			1	2	3	4	5
28	6	7	8	9	10	11	12
29	13	14	15	16	17	18	19
30	20	21	22	23	24	25	26
31	27	28	29	30	31		

August

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
31						1	2
32	3	4	5	6	7	8	9
33	10	11	12	13	14	15	16
34	17	18	19	20	21	22	23
35	24	25	26	27	28	29	30
36	31						















September

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
36		1	2	3	4	5	6
37	7	8	9	10	11	12	13
38	14	15	16	17	18	19	20
39	21	22	23	24	25	26	27
40	28	29	30				

October

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
40				1	2	3	4
41	5	6	7	8	9	10	11
42	12	13	14	15	16	17	18
43	19	20	21	22	23	24	25
44	26	27	28	29	30	31	

November

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
44							1
45	2	3	4	5	6	7	8
46	9	10	11	12	13	14	15
47	16	17	18	19	20	21	22
48	23	24	25	26	27	28	29
49	30						

December

CW	Su	Mo	Tu	We	Th	Fr	Sa
49		1	2	3	4	5	6
50	7	8	9	10	11	12	13
51	14	15	16	17	18	19	20
52	21	22	23	24	25	26	27
1	28	29	30	31			














కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

వాడివేడిగా...

పిఠాపురం కౌన్సిల్ సమావేశం

పిఠాపురం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పురపాలకసంఘ కార్యాలయంలోని కౌన్సిల్‌హాలులో చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యావతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశం వాడివేడిగా జరిగింది. టీడీపీ ఫ్లోర్‌లీడర్ అల్లవరపు నగేష్ సహా పలువురు సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రాం తాల్లో అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా భవనాలు నిర్మిస్తున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మినిట్స్ బుక్‌లో తప్పుడుగా తీర్మానాలు నమోదు చేసిన సంఘటనపై ఏమి చర్యలు తీసుకున్నారని సభ్యులు ప్రశ్నించారు. దీనికి సంబంధించిన ఉద్యోగి బదిలీ అయ్యారని, అతని నుంచి వివరణ తీసుకుంటామని కమిషనరు కనకారావు తెలిపారు. అధికారులు, కౌన్సిలర్లుపై ఆసత్య ఆరోపణలు చేస్తున్న కాంట్రాక్టర్ సూరవరపు దివాణంను ఎందుకు బ్లాక్ లిస్ట్‌లో పెట్టలేదని బోను దేవ ప్రశ్నించారు. దీనిపై ఎస్ఈకి నివేదిక ఇచ్చామని, కాంట్రాక్టర్ వివరణ తీసుకుని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమయంలో కమిషనరు, బోను దేవ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో కమిషనరు తీరుపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆయన క్షమాపణ చెప్పారు. గతంలో ర్యాటిఫికేషన్ చేసిన పనులను రద్దు చేశామని, వాటిని మరలా ఎందుకు అజెండాకు తీసుకువచ్చారని కౌన్సిలర్లు బొజ్జా జగదీశ్వరీ, సోమరౌతు లలితాదేవిలు ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శాసన సభ్యునిగా ఎన్నికయిన 7నెలలు కావస్తున్నా ఇప్పటి వరకూ ఒకసారి కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేదని పలువురు వైసీపీ కౌన్సిలర్లు ప్రస్తావించారు. కనీసం వచ్చే సమావేశాలకు హాజరయ్యేలా పవన్‌ను ఆహ్వానించాలని సూచించారు.



అధికారులను ప్రశ్నిస్తున్న నగేష్

'ఆదాయ మార్గాలు పెరిగేలా కృషి చేయాలి'

పెద్దాపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీకీ ఆదాయ మార్గాలు పెరిగేలా అధికారులు కృషి చేయాలని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సాధారణ కౌన్సిల్ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ బొద్దు తులసీ మంగతాయారు అధ్యక్షతన జరిగింది. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణంలో స్థానిక మెయిన్‌రోడ్డులో వినాయకుడి గుడి వద్ద ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం విషయం ఏమైందని ప్రశ్నించారు. నిర్మాణ విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో అనధికార కుళాయి కనెక్షన్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ పరిధిలో కల్యాణ మండపాలకు పన్నులు వేయపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి ఆదాయం పోతున్నా పట్టదా అని.. జనన,మరణ ధృవీకరణపత్రాల జారీలో మున్సిపాలిటీకీ రూ.100 చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ తీర్మానం చేసినా పట్టించుకోడం లేదన్నారు. మున్సిపల్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరాకు రూ.500 చలానా కట్టించుకుని నీటిని సరఫరా చేయాలన్నారు. అనంతరం 2024-25 సవరించిన బడ్జెట్ అంచానాలు, 2025-26 బడ్జెట్ అంచనాలు కౌన్సిల్ ఆమోదించింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ల్‌కమిషనర్ కేవీ పద్మావతి, మేనేజర్ జ్యోతీరాణీ, ఆర్వో చంద్రశేఖర్, డీఈ ప్రకాశరావు, ఏఈ జీవప్రసాద్, టీపీవో ఫణికుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం, సంపద కలగాలి

ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడసిటీ, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరికి ఆరోగ్యం, సంపద, ఆనందం కలుగజేయాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్టు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆకాక్షించారు. ఈమేరకు ఒక ప్రకటన వెలువరించారు. ప్రజలపై ఆర్థికభారం పడకూడదనే ఉద్దేశ్యంతో నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పుష్పగుచ్ఛాలు, పూలదండలు వద్దు : రాజప్ప

సామర్లకోట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలు పురష్కరించుకుని బుధవారం అచ్చంపేటలోని తన స్వగృహంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎవరూ శుభాకాంక్షలు చెప్పేందుకు పుష్పగుచ్ఛాలు, పూలదండలు, కేక్‌లు, శాలువాలు తీసుకు రావద్దని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాలయ చినరాజప్ప సూచించారు. మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నాం 12.30 గంటల వరకూ తన స్వగృహంలోనే అందుబాటులో ఉంటానన్నారు. మధ్యాహ్నాం నాయకులు, కార్యకర్తలతో కలిసి విందులో పాల్గొంటానని చెప్పారు.

విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు

సర్పవరం జంక్షన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వాకలపూడి హైస్కూల్లో కోరమండల్ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ హెడ్ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడారు. విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు. కోరమండల్ అధికారులు ఉన్నారు.

గురుకులంలో క్రిస్మస్ వేడుకలు

మండిపడుతున్న హిందూ సంఘాలు

కరప, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కరప మహాత్మాజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం వివాదాస్పదమైంది. విద్యార్థులను కూర్చోబెట్టి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఏసుక్రీస్తు పాటలు పాడారు. స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు జరపడంపై ఆంధ్రజ్యోతి ఆరా తీసింది. తమకు ప్రొవిజన్ ఉందని, ఈ వేడుకలకు ప్రభుత్వం నుంచి కొంత ఫండ్ కూడా వస్తుందని ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. దీనిపై హిందూ సంఘాలు మండిపడుతున్నాయి. దీనిపై ఏపీ బీసీ రెసిడెన్సియల్స్ స్కూల్స్ సెక్రటరీ కృష్ణమోహన్‌ను వివరణ కోరగా విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

కరప, డిసెంబరు 31(ఆంధ్రజ్యో తి): నడకుదురు జనావళి వృద్ధుల అనాధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం యంగ్‌మైండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ వెంకటరమణ దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రామకృష్ణ, చక్రరావు, సురేష్, కామేష్, లీల, శ్రీను పాల్గొన్నారు.

పాఠశాల నిర్వహణా కమిటీల శిక్షణ

కాకినాడ రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ అర్బన్ మండల పరిధిలోని మండల స్థాయి పాఠశాల నిర్వహణా కమిటీల ఒక రోజు శిక్షణా కార్యక్రమం ముగిసినట్లు ఎంఈవో సీహెచ్ రవి తెలిపారు. అర్బన్ పరిధిలోని 83 ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన నిర్వహణా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులలో ఒకరు, పాఠశాలలోని ఒక ఉపాధ్యాయునితో మండలంలోని 166మంది పాల్గొరు. వారందరికీ సమగ్ర శిక్ష కరదీపికలను అందజేశారు. డీఈవో పిల్లి రమేష్, ఏపీసీ పి.వేణుగోపాలరావు సందర్శించి శిక్షణా కార్యక్రమం లక్ష్యాన్ని వివరించి ఎస్ఎంసీ అధ్యక్షులతో మాట్లాడి వారి స్పందన తెలుసుకున్నారు. ఎంఈవో కేవీ సత్యనారాయణ, సీఎంవో సీహెచ్.నాగేశ్వరరావు పాల్గొనగా రిసోర్స్ పర్సన్‌లుగా తేజశ్రీ, వెంకటశివ, ప్రసన్నకుమార్,చంద్రశేఖర్ ఉన్నారు.

హాజరుశాతం పెంచాలి

కొత్తపల్లి, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంపొందించేందుకు పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లు కృషి చేయాలని సమగ్రశిక్షా సీఎంవో చామంతి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఉప్పాడ కొత్తపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం స్కూల్‌మేనేజ్‌మెంట్ (ఎస్ఎంసీ) చైర్మన్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. ఎంఈవోలు బుర్రా వేణుగోపాల్, జి.ఫైడిరాజు, జిల్లా రిసోర్స్ పర్సన్‌లు బి.నూకరాజు, అడపా వెంకట శ్రీనివాసరావు, పలువురు ఎస్ఎంసీ చైర్మన్లున్నారు.

పుస్తకాలు, పెన్నుల అందజేత

గొల్లప్రోలు, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ప్రవాస భారతీయరాలు డాక్టర్ పసుపులేటి అవంతి తన కుటుంబసభ్యులతో కలిసి గొల్లప్రోలులో డాక్టర్ మలిరెడ్డి వెంకట్రాజు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాలను సందర్శించారు. పాఠశాల, భవిత సెంటర్ విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిళ్లు, ఆట వస్తువులు అందజేశారు. ప్రవాస భారతీయులు పసుపులేటి మధుసూదనరావు, గ్రేగ్ గ్రిజీవా, లత, లావణ్య, జీవన్, వివేక్, కుర్రు నారాయణరావు, పడాల కన్నారావు, విద్యా కమిటీ చైర్మన్ కృష్ణవేణి పాల్గొన్నారు.

మధుసూదనప్రసాద్ సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీ

జేఎన్టీయూకే, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): నిపుణుల బృందం సిఫార్సుల మేరకు ఎం.మధుసూదనప్ర సాద్ సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు వర్శిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్, పీఆర్వో రవీంద్రనాథ్ తెలిపారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సేసిన పరిశోధనకు లభించిందన్నారు. ప్రసాద్ వ్యాసాన్ని వర్శిటీలోని యూసీఈకే విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వి.రామచంద్రరాజు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

'శబ్ద కాలుష్యానికి పాల్పడితే జరిమానా, జైలు'

కాకినాడ క్రైం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): న్యూ ఇయర్ సందర్భంగా బైక్స్ సైలన్సర్లు మోడిఫైడ్ చేసి శబ్ద కాలుష్యానికి పాల్పడితే జరిమానాతో పాటు జైలుకు పంపడం జరుగుతుందని కాకినాడ ఎస్‌డీపీవో రఘువీర్ విష్ణు హెచ్చరించారు.

మానవ హక్కులను పరిరక్షించడంలో హ్యూమన్ రైట్స్ : తాళ్లూరి

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల పరిరక్షించడంలో హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలించదని సంస్థ నేషనల్ ఛైర్మన్ తాళ్యూరి ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. కాకినాడ టౌన్‌హాల్లో హ్యూమన్ రెట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశం జరిగింది. సంస్థ సౌత్ ఇండియా ఛైర్మన్ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నేషనల్ ఛైర్మన్ ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సంస్థలో కన్సుమర్ రైట్స్ ప్రొటక్షన్ సెల్ స్టేట్ డైరెక్టర్గా ఉండూరు గ్రామానికి చెందిన ల్యాండ్ లార్డ్ కొప్పిరెడ్డి సాంబమూర్తి, డ్రగ్స్ క్రైమ్ ప్రివెన్షన్ సెల్ స్టేట్ వైస్ ఛైర్మన్ వ్యాపారవేత్త లింగమల్లు కృష్ణమూర్తిలను నియమించినట్లు నేషనల్ ఛైర్మన్ ప్రసన్న కుమార్ తెలిపారు. నియామక పత్రాలను వారి అందించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ వైస్ ఛైర్మన్ బొంగరాల రవిచంద్రన్, కాకినాడ సిటీ ఛైర్మన్ శ్రీనివాస్, రాంజీ పాల్గొన్నారు.

ఎస్సీ కులగణనపై సోషల్ ఆడిట్‌కు గడువు పెంపు

కలెక్టరేట్(కాకినాడ), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎస్సీ కుల గణనపై సోషల్ ఆడిట్‌ను పూర్తి చేయడానికి గడువు పెంచినట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిత అధికారి తెలిపారు. దీనిపై అభ్యంతరాలను ఈనెల 7వతేదీ వరకు స్వీకరిస్తామని చెప్పారు. అనంతరం ఈనెల 11వతేదీ వరకు అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. ఈనెల 17వతేదీన కులగణన తుది వివరాలను గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామన్నారు.

'డంపింగ్ యార్డును తరలించాలి'

గొల్లప్రోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాలు, పీహెచ్‌సీ చెంత దుర్గంధపూరిత వాతావరణం, దోమల బెడదతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం డంపింగ్ యార్డును తరలించాలని కౌన్సిల్ సభ్యులు డిమాండ్ చేశారు. గొల్లప్రోలు నగరపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఛైర్‌పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో వైస్‌ఛైర్మన్ గంధం నాగేశ్వరరావు, కౌన్సిలర్ బెందుకుర్తి సత్తిబాబు సహా పలువురు సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారికి ఇరువైపులా ఈ యార్డు ఉండడంతో ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణణాతీతమన్నారు. కొత్తపేట, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు సమావేశ మందిరంలోకి వచ్చేందుకు ప్రయత్నించగా సిబ్బంది సముదాయించారు.

'తూతూమంత్రంగా పూడిక తీత పనులు'

సామర్లకోట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట మున్సి పాల్టీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల్లో ప్రధాన కాలువల పూడిక తీత పనులు తూతూమంత్రంగా చేస్తున్నారని దీంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోజెస్ అధికారులపై తీవ్రంగా ధ్వజమెత్తారు. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ జీ.అరుణ అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ హాలులో నిర్వహించారు. జీరోఅవర్‌లో వైస్‌ఛైర్మన్ మోజెస్‌తో సహా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రతీ నెలా నిర్వ హిస్తున్న కౌన్సిల్ సమావేశాల్లో ఆయా వార్డుల సమస్యల పరిష్క రించాలని కోరుతున్నప్పటికీ అధికారుల్లో చలనం ఉండడంలేదన్నారు. కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, రాజ్‌కు మార్, కాళ్ళ శ్యామల, నేతల హరిబాబు, రెడ్నం సునీత,పాగా సురేష్ కుమార్, పిట్టా సత్యనారాయణ ఎలుగెత్తారు.

కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు


పరుగు పందెంలో అభ్యర్థులు

కాకినాడ క్రైం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కానిస్టేబుల్ నియామక ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో దేహదారుఢ్య పరీక్షలు రెండో రోజైన మంగళవారం కూడా కొనసాగాయి. 277 మంది హాజరు కాగా తదుపరి పరీక్షకు 184 మంది అర్హత సాధించారు. ఈ ప్రక్రియను ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పర్యవేక్షించారు.

సందడే.. సందడి

మార్కెట్‌కు కొత్త కాంతి


రాజమహేంద్రవరంలో పూలబోకేలు




కాకినాడ మార్కెట్లో డ్రైఫ్రూట్స్ బోకే


కాకినాడలో పూల బోకే షాప్


పండ్లతో అలంకరణ

స్పెషల్ కేకులు పూల బొకేలు

కార్పొరేషన్(కాకినాడ), డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎంతగానో ఎదురుచూస్తున్న కొత్త సంవత్సరం రానే వచ్చింది. దీంతో మంగళవారం జిల్లాలోని పలు నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకునేందుకు అంతా సిద్ధమయ్యారు. అందుకు తగిన విధంగా మార్కెట్‌లో వివిధ రకాల ఆకృతుల్లో కేకులు, రంగురంగుల పూలతో బొకేలు, పూల మొక్కలు అందరిని ఆకర్షించేలా తయారుచేసి మార్కెట్‌లో ఉంచారు. దీంతో న్యూ ఇయర్ కేకులు, పూల బొకేలు కొనుగోలు చేసేందుకు నగరాలు, పట్టణాల్లో రహదారులన్నీ కిటకిటలాడాయి. అర్ధరాత్రి వేళ వేడుకలు చేసుకునేందుకు కేకులు కొనుగోలు చేసుకున్నారు. మరోవైపు తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు అనుచరులు రెడీ అయిపోయారు. అందమైన ఆకృతుల్లో తయారైన పూలబొకేలను కొనుగోలు చేసేందుకు వారంతా మార్కెట్‌కు తరలివచ్చారు. స్వీట్ల దుకాణాలు కూడా కిటకిటలాడాయి. రకరకాల స్వీట్లను వ్యాపారులు సిద్ధం చేశారు.






కాకినాడలో కేకులు, స్వీట్ల దుకాణాల వద్ద రద్దీ ఏర్పడిన దృశ్యం


వాడపల్లిలో పుష్పాలంకరణ

వాడపల్లిలో పుష్పాలంకరణ

ఆత్రేయపురం,డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమైంది. ముఖ మండపం, అంతరాలయం, వసంత మండపం ధ్వజస్తంభం, ప్రాకార మండపాలకు సువాసనలు వెదజల్లే వివిధ రకాల ఫల పుష్పాలతో ముస్తాబు చేస్తున్నారు. వివిధ రకాల పూలతో నూతన సంవత్సర వేడుకలకు స్వాగతం పలుకుతూ అందంగా తీర్చిదిద్దారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు స్వామివారి దర్శనం అందించే ఏర్పాట్లు చేపడుతున్నారు. న్యూయర్ వేడుకలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్య చక్రధరరావు ఏర్పాట్లు చేపడుతున్నారు. వాడ వాడలా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఇళ్ల వద్ద 2024కు వీడ్కోలు పలుకుతూ 2025కు స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి.



కడియం పూల మార్కెట్‌కు కళ

విక్రయాల జోరు

కడియం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): కడియం మండలం కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌కు నూతన సంవత్సర శోభ సంతరించుకుంది. కొనుగోలుదారులు, రైతులు, వ్యాపారులతో మార్కెట్ కళకళలాడింది. పువ్వులు, దండలు కొనుగోలుదారులతో మార్కెట్‌లో సందడి నెలకొంది. ఒక్కసారిగా విక్రయాలు ఊపందుకోవడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు..


కొవ్వూరు పట్టణంలో బిర్యానీ సెంటర్

ఘుమఘుమలు

మార్కెట్‌లో పసందైన వంటలు తయారు చేసి అమ్మకాలు సాగించే దుకాణాల వద్ద రద్దీ ఏర్పడింది. ఘుమఘుమలాడే వివిధ రకాలను యువతకు అందుబాటులో ఉంచారు..





కడియం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): శ్రీ సత్యనారాయణ నర్సరీ గార్డెన్స్ - పల్ల గణపతి నర్సరీలో నూతన సంవత్సరం సందర్భంగా వివిధ రకాల పూలు, మొక్కలతో '2025-హ్యాపీ న్యూఇయర్' అంటూ కూర్పు చేశారు. ఈ సందర్భంగా శ్రీసత్యనారాయణ నర్సరీ గార్డెన్స్ అధినేత పల్ల గణపతి మాట్లాడుతూ నర్సరీకి వచ్చే సందర్శకుల కోసం ఈ రకం కూర్పు చేశామని, ఈ నెల 20 వరకు ప్రదర్శన ఉంటుందని చెప్పారు.

విద్యుదాఘాతంతో జోడెద్దులు మృతి


సంఘటనా స్థలంలో మృతిచెందిన ఎద్దులు, ఎద్దులకు సంస్కారాలు చేస్తున్న దృశ్యం(ఇన్‌సెట్లో)

రాజానగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): ఎడ్ల బండిపై తరలిస్తున్న బడ్డీ కొట్టు జోడెద్దుల పాలిట మృత్యువు రూపంలో కబళించింది. ఈ సంఘటనలో ఎడ్ల బండి యజమానితో పాటు మరో రైతు ప్రాణాలతో సురక్షితంగా బ యటపడ్డారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన ప్రగడ సుబ్రహ్మణ్యం అనే రైతు పశు సంపదనే నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో తన పొలం చెంతన ఉన్న వెలుగుబంద గ్రామానికి చెందిన మరో రైతు దారా ఏసుబాబు మాట మేరకు వెలుగుబంద నుంచి బడ్డీ కొట్టును ఎడ్ల బండిపై కాటవరం తరలించేందుకు ఒప్పుకున్నాడు. సుబ్రహ్మణ్యం పగ్గాలు పట్టుకుని ఎడ్ల బండి ముందు నడుస్తుండగా, ఏసుబాబు తొట్టిలో కూర్చుని బండి తోలుతున్నాడు. మరికొద్ది సేపటికి గమ్య స్థానం చేరుకుంటామన్న తరుణంలో మిర్తిపాడు సమీపానికి వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌కు దారి ఇచ్చేందుకు ఎడ్ల బండిని రోడ్డు పక్కకు మలిచాడు. ఈ సమయంలో రోడ్డు పక్కన కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు బడ్డీ కొట్టుకు అమర్చిన ఇనుప రేకులకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి. ఎడ్ల బండిపై ఉన్న ఏసుబాబుకు స్వల్ప గాయాలు కావడం గమనించిన సుబ్రహ్మణ్యం తొట్టిలో కూర్చున ఏసుబాబును చొక్కా కాలర్ పట్టుకుని కిందికి లాగేయడంతో ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు. మృతిచెందిన ఎద్దులకు నరేంద్రపురంలోని రైతు పొలంలో సంస్కారాలు చేపట్టారు. కళ్లెదుటనే ఎద్దులు విలవిలా కొట్టుకుని మరణించడంతో సుబ్రహ్మణ్యం బోరున విలపించాడు.

పీఎస్ఎల్వీ-సీ60 నమూనాలో విద్యార్థినులు



రాజానగరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని దివ్య విద్యాసంస్థల విద్యార్థినులు పీఎస్ఎల్వీ-సీ60 రాకెట్ విజయవంతం నేపథ్యంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు నూతన సంవత్సర శుభాకాంక్షలను రాకెట్ నమూనాలో ఏర్పడి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల వైస్ చైర్మన్ బర్ల విజయ్ విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రూ.20 నోటు పడిందని చెప్పి...

యానాంలో ఆరు ఫోన్లు చోరీ



యానాం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): రూ.20 నోటు పడిందని చెప్పి సుమారు 6ఫోన్లు చోరీ చేసిన సంఘటన మంగళవారం సాయంత్రం యానాంలో జరిగింది. కొందరు దొంగలు ఇదే పనిగా తిరుగుతున్నారు. మంగళవారం సాయంత్రం యానాంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో, సీసీ కెమెరాలు లేని చోట్లు దొంగలు తిరుగుతూ మీ రూ.20 నోటు జేబులోంచి పడిందని చెప్పి అది తీసుకునే సమయంలో వారితో మాటలు కలిపి వారికి తెలియకుండా జేబులో ఉన్న ఫోన్‌ను అపహరిస్తున్నారు. అది గమనించే సమయానికి వారు అక్క డ నుంచి ఉడాయిస్తున్నారు. 2గంటల వ్యవధిలోనే ఈ సంఘటనలు జరిగాయి. ఒకరి తరువాత మరొకరు సుమరు ఐదుగురు బాధితులు ఫోన్లు అపహరణకు గురైనట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై వారు విచారణ నిర్వహిస్తున్నారు.

దొంగతనాల కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు

రూ.23లక్షల 30వేల సొత్తు రికవరీ

ముమ్మిడివరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): వేర్వేరు జిల్లాల్లో పలు దొంగతనాల కేసులకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.23లక్షల 30వేలు సొత్తును రికవరీ చేశారు. ఈ వివరాలను అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్ ముమ్మిడివరం సీఐ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ఏడు కేసులకు సంబంధించి వివిధ జిల్లాలకు చెందిన ముగ్గురు నిందితులను ముమ్మిడివరం మండలం అన్నంపల్లి పంచాయతీపరిధిలోని లక్ష్మీదేవి లంక సమీపంలో మంగళవారం ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్ కుమార్, ఎస్ డి.జ్వాలాసాగర్, సిబ్బంది నిందితులను అరెస్టుచేసినట్టు తెలిపారు. కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం వడ్డిచెరువుకు చెందిన ఓలేటి మహాలచ్చారావు, పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం చిన్నమల్లం గ్రామానికి చెందిన గెద్దాడ సురేంద్ర, పశ్చిగోదావరి జిల్లా తణుకు మండలం లక్ష్మీదేవి థియేటర్ వెనక మందారపువీధికి చెందిన పొట్టుపోతుల ఉదయ్‌కుమార్‌లను అరెస్టుచేసి వారి నుంచి 277.1 గ్రాముల బంగారం, 1.215 కిలోల వెండి, 2 మెటారు సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, మొత్తం రూ.23లక్షల 30వేల సొత్తును రికవరీ చేశారు. వారిపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం పోలీసుస్టేషన్‌లో రెండు కేసులు, అయినవిల్లి పోలీసుస్టేషన్‌లో ఒక కేసు, పామర్రు పోలీసుస్టేషన్‌లో ఒక కేసు, ఏలూరుజిల్లా చేబ్రోలు పోలీసుస్టేషన్‌లో ఒక కేసు, ఉండ్రాజవరం పోలీసుస్టేషన్‌లో ఒక కేసు, పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ పోలీసుస్టేషన్‌లో ఒక కేసు మొత్తం ఏడు కేసులు నమోదయ్యాయి. ఓలేటి మహాలచ్చారావు అలియాస్ మహా పలు నేరాల్లో పోలీసులకు పట్టుబడి 2024 జూలై వరకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించి వచ్చాడని, అతడిపై పలు పోలీసుస్టేషన్లలో చాలా దొంగతనాల కేసులు నమోదై ఉన్నాయని అన్నాడు. గెద్దాడ సురేంద్ర అలియాస్ సూర్య 2023 ఫిబ్రవరి నుంచి జూన్ 2024 వరకు మండపేట పోలీసుస్టేషన్ పరిధిలో కేసులో నమోదై రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించి వచ్చాడని, అతడిపై పలు పోలీసుస్టేషన్‌లో దొంగతనాల కేసులు నమోదై ఉన్నాయన్నారు. పొట్టుపోతుల ఉదయ్‌కుమార్ అలియాస్ ఉదయ్ కూడా దొంగతనాలు చేశాడు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని టీఎస్ఆర్కే ప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్, ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్, సిబ్బందిని ఎస్పీ బి.కృష్ణారావు అభినందించారు.


రికవరీ సొత్తును విలేకర్లకు చూపుతున్న పోలీసులు

నకిలీ కరెన్సీ కేసులో ఇద్దరి నిందితుల అరెస్టు



రాజోలు పోలీసుస్టేషన్‌లో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్

రాజోలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నకిలీ కరెన్సీ కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజోలు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరారీలో ఉన్న ఇద్దరు నిందితులైన కృష్ణాజిల్లా బాపులపాడుకు చెందిన ఎస్.సత్యనారాయణ, ఐ.పోలవరం మండలం కొమరగిరికి చెందిన జె.శ్రీనివాస్‌ను ముందుగా అందిన సమాచారం మేరకు రావులపాలెం మండలం పూజారిపాలెం వద్ద అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని తెలిపారు. వారి వద్ద నుంచి రూ.500 నోట్లు 4 నకిలీ కరెన్సీ నోట్లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. ఇద్దరు నిందితులను కొత్తపేట కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండు విధించినట్టు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. సమావేశంలో రాజోలు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్, సిబ్బందిని సీఐ నరేష్‌కుమార్ అభినందించారు.

ఎఫ్ఎల్ఎన్‌తో విద్యాబోధనలో నూతన ఒరవడి

● శిక్షణాకేంద్రం కోర్స్ కోఆర్డినేటర్ రాంబాబు ● శిక్షణ పొందిన 330 మంది ఉపాధ్యాయులు


ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేస్తున్న రాంబాబు

దివాన్‌చెరువు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): విద్యాబోధనలో ఫౌండేషన్ న్యూమరసీ లిటరసీ(ఎఫ్ఎల్ఎన్) నూతన ఒరవడి సృష్టిస్తుందని శిక్షణాకేంద్రం కోర్స్ కోఆర్డినేటర్ బి.రాంబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొండగుంటూరులోని సత్యసాయి పరిమళ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న ఆరో బ్యాచ్ శిక్షణా కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయి ఆధారంగా విద్యాబోధన చేసినప్పుడే వారి అభ్యసనాస్థాయి పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థి స్థాయికి అనుగుణంగా బోధన సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయిలో ఒకటో తరగతి విద్య పునాదిగా ఉంటుందని చెప్పారు. విద్యార్థికి భాష, గణితంలో అవసరమైన ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరం ఉందన్నారు. డైట్ అధ్యాపకురాలు ఎం.జానకీదేవి, ఎంఈవో సీహెచ్‌డీ జోమిరెడ్డి, ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ జీ.అనూష మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓర్పు, సహనం ఆభరణాలుగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో నమ్మకం కలిగించేలా బోధన చేయాలని అన్నారు. ఆ విషయాన్ని ఉపాధ్యాయులు అవగాహన చేసుకుని వచ్చే విద్యాసంవత్సరానికి ముందే ఎన్‌రోల్‌మెంట్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల అభ్యసనా స్థాయి పెరిగే విధంగా బోధన చేపట్టాలని సూచించారు. సమావేశంలో కేఆర్పీలు ఈశ్వర్, గౌతమ్‌కృష్ణ మాట్లాడారు. తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అల్లూరిసీతారామరాజు జిల్లాలకు చెందిన 330 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారని రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా టీఎల్ఎంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేశారు.

కానిస్టేబుళ్ల ఎంపికకు...

కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

కాకినాడ క్రైం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కానిస్టేబుళ్ల నియామక ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులకు కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో దేహదారుఢ్య పరీక్షలు రెండో రోజైన మంగళవారం కూడా కొనసాగాయి. 277 మంది హాజరు కాగా తదుపరి పరీక్షకు 184 మంది అర్హత సాధించారు. ఈ ప్రక్రియను ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పర్యవేక్షించారు.


పరుగు పందెంలో పాల్గొన్న అభ్యర్థులు


లాంగ్ జంప్ చేస్తున్న అభ్యర్థి

బాలుడి దహస సంస్కారాలకు రూ.10వేలు సాయం

ఎటపాక, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ మద్దిమడుగు గ్రామంలో సోమవారం హత్యకు గురైన బాలుడి కుటుంబానికి సీఐ కన్నపరాజు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబం నిరపేదది కావడంతో బాలుడి దహన సంస్కారాల కోసం అతడి తల్లిదండ్రులు వెంకటేష్, రమ్యలకు నగదు అందించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని సీఐ చెప్పారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక



జెన్‌కో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు కార్మికులు

విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు నిరసన

మోతుగూడెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ జెన్‌కో మోతుగూడెం చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆల్ ఇండియా యూనియన్ (సీఐటీయూ) పిలుపు మేరకు కాంట్రాక్టు కార్మికులు మంగళవారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. చండీగఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. సీలేరు కాంప్లెక్స్‌లో పని చేస్తున్న సుమారు 220 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పించాలని, ఖాళీగా వున్న క్వార్టర్స్ ఇవ్వాలని కోరారు. సీఐటీయూ రీజనల్ సెక్రటరీ రత్నాకర్, సూర్యనారాయణ, నాయకులు బీవీ రమణ, కాంట్రాక్టు కార్మికులు, బ్రాంచ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌సన్, బ్రాంచ్ సెక్రటరీ పేపకాయల శ్రీను, ట్రెజరర్ మల్లేశ్వరరావు, జోసఫ్, సన్యాసిరావు, సూరిబాబు, దార మహేష్, రజని, బాబూరావు, సీత తదితరులు పాల్గొన్నారు.



సీలేరు కాంప్లెక్స్ ఇంజనీర్ వాసుదేవరావుకి వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్టు కార్మికులు, సీఐటీయూ నాయకులు





అర్ధనగ్నంగా ప్రదర్శన జరిపిన అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న వలంటీర్లు

'వలంటీర్లను తక్షణం విధుల్లోకి తీసుకోవాలి'

ఎటపాక, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం తమను తక్షణం విధుల్లోకి తీసుకుని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వలంటీర్లు అర్ధనగ్న ప్రదర్శనతో ధర్నా నిర్వహించారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వలంటీర్లు ఎటపాక ప్రధాన సెంటరు నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు అర్ధనగ్న ప్రదర్శనగా వెళ్లారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డేగల మాధవరావు మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న చంద్రబాబు వలంటీర్లను కొనసాగిస్తామని, వారికి గౌరవవేతనంగా రూ.10వేలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం వలంటీర్లతో వెట్టి చాకిరీ చేయించిందని విమర్శించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ప్రేమ్ కుమార్‌కు అందజేశారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సాయం

చింతూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లంకపల్లిలో కొవ్వాసి గంగయ్య ఇల్లు ఆదివారం ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు మంగళవారం బాధిత కుటుంబానికి నగదు, వంట సామగ్రి, దుప్పట్లు అందజేశారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, తెలుగు యువత నాయకుడు విజయభాస్కర్ సూచన మేరకు బాధిత కుటుంబానికి సహకారం అందించామన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఆసిఫ్, శీలం తమ్మయ్య, రవ్వ జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.రావిలంక గ్రామంలో తిప్పన కన్నయ్యమ్మ, ప్రబంధిక నాగేశ్వరరావు ఇళ్లకు అగ్ని ప్రమాదం జరిగింది. విషయం తెలిసిన రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి బాధితులను పరామర్శించి బియ్యం, కూరగాయలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఆమె వెంట ఎంపీపీ కుంజం మురళి, వైస్ ఎంపీపీ గారపాటి మురళి, జడ్పీటీసీ సిరసం సత్యవేణి, పెద్దబ్బు, సర్పంచ్ కోసు లక్ష్మణ్‌దొర, ఏఎస్ఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుల బాబ్జీ, దేవర కన్నయ్య, బండారు పెద్ద, వంగూరు పోసమ్మ, కోమలి ప్రసాద్ వున్నారు.



చింతూరు మండలం లంకపల్లిలో బాధిత కుటుంబానికి సాయం అందిస్తున్న టీడీపీ నాయకులు

స్వీట్ షాపులు, బిర్యానీ పాయింట్లు, బేకరీలు కిటకిట

కూనవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2025 నూతన సంవత్సర ఆగమన వేళ మండలంలో సందడి నెలకొంది. మండల కేంద్రంలో ప్రజలు వివిధ షాపుల్లో బిర్యానీ కొనుగోలు చేశారు. స్వీట్ల దుకాణాలు, బిర్యానీ పాయింట్లు, బేకరీలు కొనుగోలుదారులతో కిక్కిరిసాయి. మద్యం దుకాణాల ముందు మందుబాబులు బారులు తీరారు. మంగళవారం సాయంత్రం నుంచే మహిళలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి అలంకరించుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.



కూనవరంలో బిర్యానీ పాయింట్ వద్ద జనసందోహం

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

న్యూ ఇయర్ వేడుకలకు సన్నద్ధం

ప్రత్తిపాడు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో నేతల స్వగృహాలు సందడిగా మారాయి. ప్రత్తిపాడులోని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా నివాసం వద్ద భారీ వేదిక ఏర్పాటు చేశారు. అభిమానులు, కార్యకర్తలు, నాయకులు సుమారు 20వేల మంది భోజనాలు చేసేలా హైస్కూలు ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాల వద్ద టెంట్లు వేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ మంగళవారం ప్రత్తిపాడు సీఐ బి.సూర్యఅప్పారావుతో కలిసి వేదికను, అభిమానులు కలిసి వెళ్లే మార్గాలను, భోజనశాలలను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తన భర్త రాజాపై అభిమానంతో తనను కలిసేందుకు వచ్చే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బొకేలు, శాలువాలు తీసుకురావద్దన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు, పుస్తకాలు తీసుకురావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వత సురేష్, కొమ్ముల కన్నబాబు, గొల్లపల్లి బుజ్జి, ఏలేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, యాళ్ల జగదీష్, బొదిరెడ్డి గోపి, అంబటి రాంబాబు, దళే వేణు, గొంతిన సురేష్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైసీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు, ఎస్ఎంఆర్ ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు నివాసాల వద్ద కూడా న్యూ ఇయర్ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు.



ప్రత్తిపాడులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, సీఐ సూర్యఅప్పారావు, టీడీపీ నేతలు





రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేస్తున్న వైద్యులు, కోటనందూరులో దుప్పటి అందజేస్తున్న దృశ్యం

ఘనంగా ఆర్.నారాయణమూర్తి జన్మదినం

రౌతులపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి జన్మదినాన్ని రౌతులపూడిలో ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నారాయణమూర్తి నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమక్షంలో సోదరుడు రెడ్డి బుల్లబ్బాయి కేక్ కట్ చేశారు. మార్కెట్ సెంటర్లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఓం ఫౌండేషన్ సహాయకుడు సుర్ల శ్రీనివాస్ అధ్వర్యంలో యువత వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కైశర్ల సత్యనారాయణమూర్తి, టీడీపీ యువ నేత ఇటంశెట్టి అశోక్, వైద్యులు, సిబ్బంది, గ్రామ యువకులు పాల్గొన్నారు.

కోటనందూరు (ఆంధ్రజ్యోతి): కోటనందూరులో సినీ నటుడు నారాయణమూర్తి పుట్టిన రోజును అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. హాజరైన వారందరికీ స్వీట్లు పంచిపెట్టారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

జగ్గంపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోలీస్ స్టేషన్లో గోకవరం ఆటో స్టాండ్ ఆటో ఓవర్స్ కం డ్రైవర్స్‌కు పోలీసులు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించి నెంబర్లు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సీఐ వైఆర్కే శ్రీనివాస్ కోరారు. హైవేపై ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లైవ్‌లో ఉండేలా చూసే బాధ్యతను యూనియన్ తీసుకోవాలన్నారు. తోటి మహిళా ప్రయాణికుల్లా ప్రయాణిస్తూ బ్యాగుల్లో దొంగతనాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రయాణికులను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరైనా దారి మధ్యలో దిగిపోతానంటే ఏమాత్రం అనుమానం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రతి ఆటో కార్మికుడు సంవత్సరానికి రూ.350 ఇన్సూరెన్స్ కడితే రూ.10లక్షలు వరకు కవరేజ్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో గోకవరం స్టాండ్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, యూనియన్ సభ్యులు, ఎస్ఐ రఘునందనరావు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కేసులు: సీఐ

ఎటపాక, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదీ పరివాహక ప్రాంతాల నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు చేయడం, నిల్వ ఉంచి అక్రమ రవాణా చేసే వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని సీఐ కన్నపరాజు, ఆర్ఐ బాచిరాజు హెచ్చరించారు. మంగళవారం ఎటపాక పోలీస్ స్టేషన్‌లో సీఐ కన్నపరాజు మండలంలోని ట్రాక్టర్ల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనుమతి లేకుండా రాత్రి వేళల్లో ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు: ఎస్ఐ సాధిక్

మారేడుమిల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దని ఎస్ఐ ఎస్కే సాధిక్ కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రిసార్ట్స్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





గండేపల్లి మండలం మల్లేపల్లిలో విజేతలకు బహుమతుల ప్రదానం, కిర్లంపూడిలో విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

గండేపల్లి, కిర్లంపూడిల్లో విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు

గండేపల్లి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లేపల్లి హైస్కూల్లో మంగళవారం మండల స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. మొత్తం 22 ప్రదర్శనలు రాగా మూడు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. నాయకంపల్లి హైస్కూలు నుంచి డి.సత్యకుమార్ స్వామి, గండేపల్లి హైస్కూలు నుంచి జి.లోకేష్, వి.మధుమోహన్, యల్లమిల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి వీవీ రత్నం మాస్టారు ఎంపికయ్యారు. వారికి ఎంఈవో కేహెచ్ నాయక్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కనిగిర శ్రీను సర్టిఫికెట్లు అందించారు. జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన జనవరి 3న కాకినాడలో జరుగుతుందని చెప్పారు.

కిర్లంపూడి (ఆంధ్రజ్యోతి): స్థానిక హైస్కూల్‌లో కిర్లంపూడి మండల స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు హాజరై భౌతికశాస్త్రం, రసాయన, స్పేస్ పర్యావరణ శాస్త్రం, గణితం, ఇంజనీరింగ్, బయో,కంప్యూటర్ సైన్స్ అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఉపాధ్యాయులు కూడా పలు అంశాలను ప్రదర్శించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు టి.జోసెఫ్, ఎం.చిన్నారావు, హెచ్ఎం ప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తహసీల్దారు మురార్జీకి వినతిపత్రం ఇస్తున్న మాలమహానాడు నాయకులు

'ప్రభుత్వ యంత్రాంగం ద్వారా కులగణన చేపట్టాలి'

తొండంగి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా సేకరించిన షెడ్యూల్డు కులాల గణనకు చట్టబద్ధత లేనందున దానిని రద్దుపరిచి ప్రభుత్వ యంత్రాంగం ద్వారా చేపట్టాలని మాల మహానాడు తొండంగి మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం తొండంగి తహసీల్దారు మురార్జీకి వినతిపత్రం అంద జేశారు. జీవో నెం.91 వెంటనే రద్దు చేయాలని, వలంటీర్ల ద్వారా సేకరించిన డేటాకు సోషల్ ఆడిట్ ద్వారా చట్టబద్ధత కల్పించే ప్రయత్నాన్ని విరమించాలన్నారు. బాధ్యతా యుతమైన ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ఇంటింటికీ వచ్చి డేటా సేకరించాలని డిమాండ్ చేశారు. తొండంగి, ఒంటిమామిడి సర్పంచ్‌లు సోమాల ప్రసాద్, అంగులూరి సుధాకర్, శివకోటి ప్రకాష్, విజయబాబు తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.



పాఠశాల విద్యా కమిటీ సభ్యులను, సాగునీటి సంఘాల సభ్యులను సన్మానిస్తున్న టీడీపీ నేతలు శివ, శ్రీను

'కష్టకాలంలో అండగా ఉన్న వారందరికీ గుర్తింపు'

శంఖవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వారందరినీ గుర్తిసామని టీడీపీ నాయకుడు వెన్నా శివ పేర్కొన్నారు. ఇటీవల గెలుపొందిన పాఠశాల విద్యా కమిటీ సభ్యులను, సాగునీటి సంఘాల సభ్యులను మంగళవారం కత్తిపూడిలో టీడీపీ బీసీ నేత కంచిబోయిన శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గాబు కృష్ణ, దేశలింక వెంకటరమణ, కొయ్యా రమణ, కేళంగి జనార్దన్, తెలుగు యువత అధ్యక్షుడు గాబు శివ, ఈసరపు సురేష్, ఉప్పిలి కొండరాజులు తదితరులు పాల్గొన్నారు.

వనవాసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

అడ్డతీగల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మంగళవారం వారపు సంత సందర్భంగా అడ్డతీగల, గంగవరం మండలాల్లో వనవాసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్టు బీజేపీ జిల్లా కార్యదర్శి స్వప్నకుమారి తెలిపారు. వైద్య శిబిరాలను మన్యంలో మరింత విస్తృతం చేస్తామన్నారు. వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ఆరోగ్యానికి సంబంధించి ఎన్నో అద్భుతాలు వున్నాయని, ఆ ప్రకారం జీవనం సాగించాలని కోరారు.

నూతన సంవత్సర ముందస్తు వేడుకలు

కోటనందూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక మదర్ విద్యా సంస్థలో నూతన సంవత్సర ముందస్తు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని చైర్మన్ పెనుముచ్చు నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ప్రదానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, చాయిశ్రీదేవి, భారతి, యర్ర సత్య, గంగాభవాని, దుర్గాభవాని, అంకంరెడ్డి రమణమ్మ పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

కిర్లంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈవో ఎం.చిన్నారావు అధ్యక్షతన మంగళవారం పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఆర్పీలు పి.శశికళదేవి, ఆనందకుమారి హాజరయ్యారు. పిల్లలను వేధించినా, వారిపై లైంగిక వేధింపులకు పాల్పడినా చర్యలు తప్పవన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈవో జోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరానికి స్వాగతం

ఏలేశ్వరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం 2025కు స్వాగతం చెప్పడానికి సర్వత్రా ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేక్‌లు, పూలదండలు, మిఠాయిలు, బొకేలు, ముగ్గులు విక్రయ దుకాణాలు కొనుగోలుదారులతో కళకళలాడాయి. ఇళ్లు, దుకాణాల ముందు న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ మహిళలు రంగవల్లులను తీర్చిదిద్దారు. గ్రీటింగ్ కార్డులకు కాలం చెల్లిన నేపథ్యంలో స్మార్ట్ ఫోన్లలో సంక్షిప్త సందేశాలను ఆకర్షణీయమైన చిత్రాలపై పొందుపరిచి ఆత్మీయులకు పంపిచేస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విటర్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ఆత్మీయతను పంపించుకుంటున్నారు.

తునిలో భారీ ఏర్పాట్లు

తుని రూరల్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): తుని పట్టణంలో కూటమి పార్టీ శ్రేణులు న్యూ ఇయర్ ఏర్పాట్లు భారీ ఎత్తున చేపడుతున్నారు. తుని, కోటనందూరు, తొండంగి, మండలాల నుంచి కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్టు టీడీపీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్ తెలిపారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య బుధవారం ఉదయం నుంచి కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని చెప్పారు.

కూనవరంలో కోతుల బెడద

కూనవరం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కూనవరంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి నిత్యం రోడ్లపై నడిచేవారిపై దాడి చేస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఇళ్లల్లోకి ప్రవేశించి సామగ్రిని పాడుచేస్తున్నాయి. ఇటీవల సత్యనారాయణ అనే వ్యక్తిపై కోతులు దాడిచేసి గాయపరిచాయి. కోతుల బెడద నుంచి కాపాడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.



సాల్మన్‌రాజు మాస్టారికి సత్కారం

జగ్గంపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజపూడిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన సాల్మన్‌రాజు మాస్టారు మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన్ను టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మారిశెట్టి భద్రం, ఎస్వీఎస్ అప్పలరాజు సత్కరించారు. అనంతరం రాజపూడి పాఠశాలకి సౌండ్ బాక్స్ బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి, రేకా బులిరాజు, ఊయ్యూరి నాని, అచ్యుత రామయ్య, బుల్లబ్బు, విద్యా కమిటీ చైర్మన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.